సాక్షి
సూర్యాపేట
బుధవారం । 13 । మార్చి । 2024




ముగిసిన కబడ్డీ పోటీలు

మేళ్లచెరువులో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళల కబడ్డీ పోటీలు ముగిశాయి. - 8లో



ప్రాజెక్టుల గేట్లెత్తండి

ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. - 8లో



న్యూస్‌రీల్

నేడు కోదాడలో మంత్రులు ఉత్తమ్, భట్టి పర్యటన

కోదాడ: కోదాడ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు బుధవారం పర్యటించను న్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా వారు రెడ్లకుంటకు చేరు కుంటారు. ఇక్కడ పాలేరు వాగుపై రెడ్లకుంట వద్ద రూ. 47.54 కోట్లతో 4460 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయను న్నారు. అనంతరం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ వద్ద ఉన్న ఉత్తమ్ పద్మా వతి ఎత్తిపోతల పథకానికి రూ.5.30 కోట్లతో చేపట్టనున్న పునరుద్ధరణ పనులను ప్రారం భించనున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అధ్యక్షతన జరిగే ఈ రెండు కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ నాయకులు కోరారు.

14న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి రాక

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నియోజకవర్గం లో ఈనెల 14న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించను న్నట్లు మంత్రి ఉత్తమ్ క్యాంప్ కార్యాలయ అధికారి వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. రూ. 74.80 కోట్లతో పట్టణంలోని ఫణిగిరి గుట్ట వద్ద 2,160 సింగిల్ బెడ్ రూం ఫ్లాట్స్ పనుల పునఃప్రారంభం పైలాన్‌ను సాయంత్రం మంత్రులు ఆవిష్కంచ నున్నట్లు పేర్కొన్నారు. పాలకవీడు మండలం బెట్టె తండాలో రూ. 33.83 కోట్లతో నిర్మించ నున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈలిఫ్ట్ ద్వారా బెట్టె తండా, సజ్జాపురం, పొండ్యతండా గ్రామాల పరిధిలోని 2,041ఎకరాలకు సాగు నీరు అందు తుందని పేర్కొన్నారు.

గోదావరి జలాలు విడుదల



71డీబీంంకు వస్తున్న గోదావరి జలాలు

అర్వపల్లి: యాసంగి సీజన్‌కు గాను జిల్లాకు గోదావరి జలాలను ఐదవ విడతగా వారబందీ విధానంలో మంగళవారం విడుదల చేశారు. ప్రస్తుతం జిల్లాకు 1,000 క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. ఈ నీటిని 69,70,71 మూడు డిస్ట్రిబ్యూటర్లకు పంపిణీ చేస్తున్నట్లు బయ్యన్న వాగు డీఈఈ ఎం.సత్యనారాయణ, ఏఈ అమర్ తెలిపారు. రైతులు నీటిని వృథా చేయ కుండా పంటపొలాలకు వాడుకోవాలని కోరారు.

ముగిసిన రాష్ట్రస్థాయి ఎద్దుల పందేలు



విజేతకు ట్రాక్టర్ అందించిన తర్వాత సత్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మేళ్లచెరువు : మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల సంద ర్భంగా ఐదు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎద్దుల పందేలు మంగళవారం రాత్రి ముగిశాయి. సీనియర్స్ విభాగంలో 11జతలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో హైదరాబాద్‌కు చెం దిన సజ్జా హస్యా చౌదరికి చెందిన జత మొదటి బహుమతి సాధించింది. దీంతో మహీంద్రా ట్రాక్టర్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మా వతి చేతుల మీదుగా విజేతలకు అందించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శంభిరెడ్డి, ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు, జెడ్పీటీసీ పద్మ గోవిందరెడ్డి, పోశం నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, భాస్కరెడ్డి, దేవాలయ పాలకవర్గ కమిటీ సభ్యు లు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి క్షేత్రపాలకుడిగా పూజలందుకుంటున్న శ్రీఆంజనేయస్వామికి అర్చకులు ఆకుపూజను మంగళవారం విశేషం గా నిర్వహించారు. అంజనీపుత్రుడు హనుమం తుడికి ఇష్టమైన రోజు కావడంతో ప్రధానాల యంతో పాటు విష్ణు పుష్కరిణి వద్ద, పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని సిందూరం, పాలతో అభిషేకించారు. అనంతరం తమలపా కులతో ఆకు పూజ జరిపించారు. హనుమంతు డికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి, భక్తులకు ప్రసాదం అందజేశారు.

ఒక చేదబావి.. 30 విద్యుత్ మోటార్లు

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న పురాతన చేదబావికి 30 విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసుకొని ప్రజలు నీటిని వాడుకుంటు న్నారు. గతంలో గ్రామంలో అనేక సార్లు నీటి సమస్య ఏర్పడినా ఈ చేదబావి మాత్రం ఎండిపో లేదు. ప్రస్తుత వేసవిలో కూడా ఈ బావిలో పుష్క లంగా నీళ్లున్నాయి. పరిసర ప్రాంత వాసులు ఈ నీటినే వినియోగిస్తున్నారు.





జీరో బిల్లు అందలే..

25 వేల మంది అర్హులకు దక్కని గృహజ్యోతి

- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో తప్పిదాలు
- అవగాహన లేకుండా ఎంట్రీ చేసిన కంప్యూటర్ ఆపరేటర్లు
- అర్హత ఉన్నా పథకానికి దూరం
- ప్రజాపాలన సేవాకేంద్రాల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణలు



గృహజ్యోతి వివరాలు

మొత్తం దరఖాస్తులు	అర్హులుగా గుర్తించింది
2.75లక్షలు	1.45లక్షలు
జీరో బిల్లు జారీ చేసింది	1.20లక్షలు

దురాజ్‌పల్లి (సూర్యాపేట): గృహజ్యోతి పథకం దర ఖాస్తుల ఆన్‌లైన్ నమోదులో జరిగిన పొరపాట్ల కారణంగా ఈ నెలలో జిల్లాలో వేలాది మందికి జీరో విద్యుత్ బిల్లులు అందకుండా పోయాయి. అర్హతఉన్నా పథకానికి దూరం కావాల్సి వస్తోంది. విద్యుత్ సిబ్బందిని ప్రశ్నిస్తే మళ్లీ అప్లయ్ చేసు కోవాలని సమాధానం ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రజాపాలన సేవా కేంద్రాలకు పరుగులు పెడుతు న్నారు. కానీ ఎడిట్ ఆప్షన్ ఇవ్వకపోవడంతో తామే మీ చేయలేమని ఆపరేటర్లు చేతులెత్తేస్తున్నారు.

తప్పుగా నమోదు చేయడంతో..

రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో జిల్లాలో 475 పంచాయతీలు, 5 మున్సిపా లిటీల్లో అధికారులు గ్రామ, వార్డుసభలు నిర్వహిం చి అభయహస్తం పేరిట దరఖాస్తులు స్వీకరిం చారు. ఇందులో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ కోసం జిల్లావ్యాప్తం గా 2,75,272 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని ప్రైవేట్ ఆపరేటర్ల సహకారంతో ఆన్‌లైన్ చేశారు. ఇందులో చాలా మందికి సరైన అనుభవం లేకపోవడంతో దరఖాస్తుదారుల పేర్లు, మీటర్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్ నంబర్లను తప్పుగా నమోదు చేశారు. అలాగే ఒక్కో గ్రామంలో, ఒక్కో వీధిలో ఒక్కో విధంగా దరఖాస్తుకు నంబర్లు ఇచ్చారు. ఈ దరఖాస్తులు నేరుగా విద్యుత్ సంస్థల చేతికి వెళ్లడంతో వారు కూడా తప్పులు సరిచేయ కుండానే ఓకే చేసేశారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 1.45 లక్షల మంది మాత్రమే అర్హులని అధికారులు గుర్తించారు. ఈ నెల 1వ తేదీ నుంచి విద్యుత్ సిబ్బంది కరెంట్ బిల్లులు జారీ చేస్తున్నారు. ఇందు లో ఇప్పటి వరకు సుమారు లక్షా 20 వేల మందికి జీరో విద్యుత్ బిల్లులు అందించగా 25వేల మందికి అందలేదు. దీంతో వేలాది మంది అర్హులైన వారు గృహజ్యోతి పథకానికి దూరమయ్యారు. తాము దరఖాస్తులు చేసుకున్నప్పటికి ఎందుకు జీరో బిల్లు లు ఇవ్వట్లేదని విద్యుత్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎడిట్ ఆప్షన్ లేక ఇబ్బందులు

ప్రజాపాలన అప్లికేషన్లకు సంబంధించి సవర ణలు చేసేందుకు ప్రతి మండలం, మున్సిపా లిటీల్లో ప్రభుత్వం సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండలాల్లో అయితే ఎంపీడీఓ కార్యా లయాల్లో, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కార్యా లయాల్లో ఈ సెంటర్లను ప్రారంభించారు. ఒక్కో కార్యాలయంలో ఇద్దరు కంప్యూటర్ ఆప రేటర్లకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఈ సెంటర్లకు గతంలో చేసుకున్న దరఖాస్తులో విద్యుత్ సర్వీస్(మీటర్ నంబర్), ఆధార్ నం బర్, రేషన్‌కార్డు నంబర్ తప్పుగా పడితే సరిచే సే అవకాశం ఇచ్చారు. కానీ, గతంలో కొన్ని కారణాలతో 200 యూనిట్లకు దరఖాస్తులు చేసుకొని వారు, లేక ఆపరేటర్ల తప్పుతో సర్వీస్ నంబర్ వద్ద లేదు అని నమోదు చేసిన వారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వలేదు. ఒకవేళ కొత్తగా అప్లికేషన్ ఎంట్రీ చేయడానికి ప్రయత్నిస్తే ఆధా ర్, రేషన్ కార్డ్, మొబైల్ నంబర్ ఆధారంగా గతంలోనే ఎంటర్ చేసినట్లు చూపుతుండడం తో ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వం స్పందించి సవరణ అవకాశం తోపాటు, కొత్తవారు దరఖాస్తు చేసుకునేం దుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

పదో తరగతికి 67 సెంటర్లు

- 18 నుంచి వార్షిక పరీక్షలు
- జిల్లాలో పరీక్ష రాయనున్న 12,133 మంది విద్యార్థులు
- ప్రతి సెంటర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్నపత్రాలు

'సాక్షి'తో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్



అశోక్, డీఈఓ

సూర్యాపేటటౌన్ : 'ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పదో తర గతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లాలో మొత్తం 67 సెంటర్లలో పరీక్షలు జరగనున్నాయి. ఈ సెంటర్లలో తాగునీరు, మరుగుదొడ్లు, డ్యూయల్ డెస్కులు, విద్యుత్ తదితర వసతులు ఏర్పాటు చేశాం. సెం టర్లలో సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేశాం' అని జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై మంగళవారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. కలెక్టర్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు..

జిల్లాలో 150 ప్రైవేట్, 230 ఉన్నత, తొమ్మిది మోడల్ స్కూల్, 23 కేజీబీవీలతో పాటు మైనార్టీ, బీసీ గురుకులాలు, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 12,133 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం జిల్లాలో 67 సెంటర్లను ఏర్పాటు చేశాం. ప్రతి సెంటర్‌లో సీసీ కెమెరాలు ఉంటాయి. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావర ణంలో పరీక్షలు రాసుకోవాలి

పకడ్బందీగా పరీక్షలు..

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రతి సెంటర్‌కు ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారు లను నియమించారు. ప్రతి సెంటర్ దగ్గర పోలీస్ బందోబస్తు ఉంటుంది. అలాగే ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాం. పరీక్షలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృం దాలు, నలుగురు రూట్ ఆఫీసర్‌లను నియమిం చాం. వీరు ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షి స్తారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు తావులేకుం డా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం. విద్యార్థులు పరీక్షకు వచ్చేందుకు వీలుగా ఆ సమయంలో బస్సులు ఎక్కువగా నడపా లని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశారు.

విద్యార్థుల పర్యవేక్షణకు టీంల ఏర్పాటు...

పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చేందుకు మొదటి నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నాం. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగ తులు నిర్వహిస్తున్నాం. అలాగే ఇటీవల జిల్లా కలెక్టర్ మండల, జిల్లా టీంలను ఏర్పాటు చేశారు. ఈ టీం లో మండల స్థాయిలో ఎంఈఓ, సీనియర్ హెచ్‌ఎం, తహసీల్దార్ ఉంటారు. జిల్లా స్థాయిలో డీఈఓతో పాటు జిల్లా అధికారులు ఉన్నారు. వీరు ప్రతి వారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రిపరే షన్‌ను తనిఖీ చేస్తారు. ప్రత్యేక తరగతులు ఎలా నడు స్తున్నాయి?మధ్యాహ్నభోజనం నిర్వహణ ఎలా ఉం దని పర్యవేక్షించి కలెక్టర్‌కు నివేదిస్తున్నారు. ఈ ఏడాది జిల్లా రాష్ట్రంలో టాప్ 5లో ఉండేలా అధికారు లు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆ దిశగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నాం.

గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి..

విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం 9.30గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. సెంటర్లను ముందే తెలుసుకొని పరీక్ష కేంద్రానికి సమ యానికి ముందే చేరుకుంటే ఒత్తిడి ఉండదు. ఒక్క నిమిషం నిబంధన ఏమీ లేదు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల వరకు అనుమ తిస్తారు. విద్యార్థులు పాఠశాలల్లో హాల్ టికె ట్‌లు ఇవ్వకుంటే ఆన్‌లైన్‌లో కూడా నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు ఎలాం టి ఒత్తిడి, భయాందోళనకు గురికాకుండా పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో రాసుకోవాలి.

చూపు..చేతి వైపేనా!

కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నాయమా?

- రాజకీయ భవిష్యత్తుపై ఆలోచనలు చేస్తున్న గుత్తా కుటుంబం
- సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో అమిత్ భేటీ
- కాంగ్రెస్‌లో చేరే ఆలోచనల్లో భాగమేనని చర్చ
- బీఆర్ఎస్ నుంచి ఎంపీ టికెట్ అవకాశాలు కరువు



గుత్తా అమిత్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధ మవుతున్నట్లు తెలిసింది. రాజకీయ ఎదుగుదలకు సొంత పార్టీ నేతల నుంచి సహకారం లేకపోవడం తో ఆయన అడుగులు కాంగ్రెస్ వైపు పడుతున్నట్లు చర్చ జరుగుతోంది. ప్రస్తుతానికి సరైన దారి అదే నని, కాంగ్రెస్ పార్టీలో చేరితేనే భవిష్యత్ బాగుం టుందని గుత్తా కుటుంబం భావిస్తున్నట్లు తెలుస్తోం ది. అందులో భాగంగానే గుత్తా సుఖేందర్‌రెడ్డి తన యుడు గుత్తా అమిత్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో మంగ ళవారం భేటీ అయ్యారు. అయితే, నరేందర్‌రెడ్డితో తమకున్న బంధుత్వం కారణంగానే అమిత్ కలిసి నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుత్తా సుఖేందర్‌రెడ్డి అనుచరులు పలువురు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రె స్‌లో చేరారు. తిప్పర్తి జెడ్పీటీసీ సభ్యుడు పాశం రాంరెడ్డితో పాటు దేవరకొండలో ఆలంపల్లి నర్సిం హ ఇతర నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపో యారు. ఆ సమయంలో గుత్తా కుటుంబం పార్టీ మారుతుందనే ప్రచారం జరిగినా, దానిని సుఖేంద ర్‌రెడ్డి కొట్టిపారేశారు. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నిక ల్లో దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ తరఫున నియోజకవర్గ ఇన్‌చార్జిగా అమిత్‌రెడ్డి ప్రచారం చేశారు. ఎంపీ టికెట్‌కు సహక రించని బీఆర్ఎస్ నేత లుఅసెంబ్లీ ఎన్నికల సమయంలో తన కుమారుడు అమిత్‌రె డ్డికి మునుగోడు టికెట్ ఇప్పించేందుకు సుఖేం దర్‌రెడ్డి ప్రయత్నిం చారు. అప్పుడు అమిత్‌కు టికెట్ దక్కలేదు. ఎంపీ ఎన్నికలు వస్తుం డటంతో.. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల్లో ఎక్కడి నుంచైనా టికెట్ దక్కించుకునేం దుకు ప్రయత్నాలు చేశారు. అయితే, అమిత్‌కు టికెట్ తాము సహకరించబోమని మాజీ మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కొందరు అధిష్టానానికి చెప్పినట్లుగా ప్రచారం సాగింది. తనకు బీఆర్ఎస్ నేతలు సహకరించరనేది తేలిపోవడంతో పార్లమెం ట్ ఎన్నికల్లో పోటీచేయబోమని బీఆర్ఎస్ అధిష్టా నానికి అమిత్ చెప్పేశారు. ఆయన మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని నాలుగు రోజుల క్రితం కలిశారు. దీంతో గుత్తా కుటుంబం పార్టీ మారడం పక్కా అని ప్రచారం జరిగింది.

సీఎం సలహాదారుతో భేటీ

హైదరాబాద్‌లో మంగళవారం ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో అమిత్ రెడ్డి భేటీ అయ్యారు. దీంతో రేపో మాపో కాంగ్రెస్‌లో చేరుతారనే చర్చ జోరందుకుంది. బంధుత్వం కారణంగానే నరేందర్‌రెడ్డిని కలిసినట్లుగా చెబుతున్నా.. ఏదైనా పదవి కోసం స్పష్టమైన హామీ పొం దేందుకే కలిసినట్లుగా చర్చ జరుగుతోంది. భువనగిరి ఎంపీ టికెట్ అడుగుతున్నా, అది కుదరకపోతే పార్టీ నుంచి స్పష్టమైన హామీ లభించిన తరువాతే కాంగ్రెస్‌లో చేరే విష యంలో నిర్ణయం తీసుకుంటారని గుత్తా వర్గీయుల ద్వారా తెలుస్తోంది.

పట్టణాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వం పట్టణాల్లో నివసిస్తున్న పేదల కోసం ఉపాధి హామీ పనులు ప్రారంభిం చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని అమరవీరుల స్మారక భవన్‌లో ఆ సంఘం జిల్లా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.జానయ్య, నాయకులు ఎస్.వెంక టేశ్వర్లు, ఆర్.రామకృష్ణారెడ్డి, బి.బాలు, హర్యా, వెంకన్న, శ్రీను, భిక్షం, రమేష్ పాల్గొన్నారు.





బ్రహ్మోత్సవ శోభ

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం దేవతాహ్వానం నిర్వహిస్తున్న అర్చకులు , పూర్ణాహుతి నిర్వహిస్తున్న ప్రధానార్చకులు

మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : మహిళలపై కేంద్ర ప్రభుత్వ మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడా లని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంలో భాగంగా మంగళవారం సూర్యా పేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో ప్రగ తిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. వివిధ రం గాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలు తమకు పని గంటలు తగ్గించాలని, పురుషులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణుక, అధ్యక్షు రాలు చంద్రకళ, వెంకన్న, నాగయ్య, అఖిల్ కుమార్, జయమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు

నిబంధనలకు లోబడి పనిచేయాలి

- కలెక్టర్ వెంకటరావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఎన్నికల విధులకు కేటాయించిన టీములు, సిబ్బంది నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని కలెక్టర్ ఎస్. వెంక టరావు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేప థ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి డివిజన్‌లో ఆర్డీఓలు మోడల్‌కోడ్‌పై సమావే శాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుబంధం గా పనిచేయకూడదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాకు మంచి పేరు వచ్చిందని, మీ అందరి వల్ల జనవరి 25న గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నామని, ఇది మీ అందరికీ అంకితం చేస్తు న్నానని కలెక్టర్ తెలిపారు. షెడ్యూల్ వచ్చిన వెం టనే ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పోర్టల్లలో ఎలాంటి రాజకీయ, ప్రభుత్వానికి సంబంధించిన వాటిలో ఫొటోలు ఉండకూడదని తీసివేయాలని, ప్రైవేటు వ్యక్తుల ఇళ్లపై వాల్ పోస్టర్లు, బ్యానర్స్ పూర్తిగా తీసివేయాలని పార్టీలకు సంబంధించిన దిమ్మెలు వాటిపై పెయింట్స్ వేయాలని సూచిం చారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్‌ను పోలీసులు సక్రమంగా నిర్వహిం చాలన్నారు. ఎన్నికల టీములు ఎలాంటి పక్ష పాతం లేకుండా పని చేయాలన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ట్రైనీ ఎస్పీ రాజేష్ మీనా, ఎస్ఎల్ఎంటీలు విప్పర్ల రమేష్, పి. వెంకటే శ్వర్లు, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, చిత్రంలో అదనపు కలెక్టర్, ఎస్పీ

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించాలని కలెక్టర్ ఎస్. వెంకటరావు అధికారు లను ఆదేశించారు. టీఎస్ ఐపాస్‌పై మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పారిశ్రామిక రంగానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సర్వీస్ సెక్టార్లలో సబ్సిడీ మంజూరు చేశామన్నారు.

విశ్వకర్మ యోజనలో మొదటి స్థానంలో సూర్యాపేట జిల్లా

విశ్వకర్మ యోజన అమలులో రాష్ట్రంలోనే సూర్యా పేట జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ ఎస్. వెంకటరావు వెల్లడించారు. ఏ కులస్తులైనా చేతివృత్తుల్లో కొనసాగుతున్న వారు అర్హులని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 6,109 దరఖాస్తు లు అందగా వాటిలో 2,808 దరఖాస్తులను పరిశీలించామన్నారు. ఈ పథకంపై ప్రజల్లో అవ గాహన పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం టి. సీతారాం, ఎల్‌డీఎం బాపూజీ, ఆర్‌టీఓ సురేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యుత్ శాఖ ఇంటర్ సర్కిల్ పోటీలు ప్రారంభం



నాటిక ప్రదర్శిస్తున్న విద్యుత్ అధికారులు

యాదగిరిగుట్ట: ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ ఇంటర్ సర్కిల్ మహిళల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో మంగళవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనాథ్, డీఈ మల్లికార్జున్, జయభాస్కర్, టెక్నికల్ డీఈ శ్రీనివాస్‌చారి ఈ పోటీలను ప్రారంభించారు. పలువురు విద్యుత్ అధికారులు ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలు గురువారం వరకు కొనసాగుతాయని పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ లైన్‌మెన్ గునగంటి బాబురావుగౌడ్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏడీలు సూర్యనాయక్, సురేంద్రనాయక్, ఏఈలు శ్రీనివాస్, సాంస్కృతిక సెక్రటరీ రాజు, గునగంటి బాబురావుగౌడ్, పి. సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

మగిసిన రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ పోటీలు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మేళ్లచెరువు: మండల కేంద్రంలోని ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా ఐరా రియాల్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళల కబడ్డీ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ కృష్ణా జిల్లా, సూర్యాపేట జిల్లా జట్టు రెండో బహుమతి, మూడో బహుమతి రంగారెడ్డి జిల్లా, నాల్గో బహుమతి విశాఖపట్నం జిల్లా గెలుచుకున్నాయి. విజేతలకు వరుసగా రూ.75 వేలు, రూ.50వేలు, రూ.35వేలు, రూ.20వేలు అందించారు.

విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించాలి

కోదాడ: ప్రతిభ ఉన్న విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ కబడ్డీ కోచ్ శ్రీనివాసరావు అన్నారు. ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని తేజ విద్యాలయంలో ప్రతిభ కలిగిన కబడ్డీ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 206 మంది విద్యార్థులు పాల్గొనగా.. 14 అంశాలను పరిశీలించి ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమం బుధవారం కూడా కొనసాగనుంది. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి, పాఠశాల నిర్వాహకురాలు రమ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్వజారోహణం.. దేవతాహ్వానం

- యాదాద్రిలో రెండో రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు
- నేటి నుంచి అలంకార సేవలకు శ్రీకారం

యాదగిరిగుట్ట: యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఉదయం అగ్ని దేవుడికి ఆరాధన, హవనం.. గరుడ ఆళ్వారుడికి ఇష్ట నైవేద్యం, ధ్వజపూజ.. రాత్రి సకల దేవతలకు ఇష్టమైన మేళతాళాలకు పూజ, దేవతాహ్వానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ ఈఓ రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి. నర్సింహమూర్తి, ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటచార్యులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, రుత్వికులు, వేదపారాయణీకులు, యాజ్ఞాచార్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ధ్వజపటం ఊరేగింపు..

ఆలయంలో ఉదయం నిత్యారాధనలు పూర్తయిన అనంతరం ఉత్తర ప్రథమ ప్రాకార మండపంలోని యాగశాలలో యాజ్ఞీకులు హోమాది పూజలు నిర్వహించారు. ఉదయం 11గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు, యాజ్ఞీకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య పూర్ణాహుతిని జరిపించారు. అనంతరం ప్రత్యేక వస్త్రంపై తీర్చిదిద్దిన గరుఢాళ్వారుడి పటాన్ని, ప్రత్యేక పల్లకీపై ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ముఖ మండపంలోని ధ్వజ స్తంభం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులకు,



ఉత్సవమూర్తులను, గరుడ పటాన్ని తిరువీధుల్లో ఊరేగిస్తున్న అర్చకులు

ధ్వజ స్తంభం వద్ద గరుఢ ఆళ్వారుడి ధ్వజ పటానికి ప్రత్యేక పూజలు గావించారు. ధ్వజ స్తంభానికి గరుడ ఆళ్వారుడిని చిత్రించిన ధ్వజ పటాన్ని కట్టి ఆగమ శాస్త్ర పద్ధతిలో వేడుకను నిర్వహించారు. రామానుజ కూటము నుంచి గరుడ ముద్దలను తీసుకొచ్చి మొదటగా ఉత్సవమూర్తుల వద్ద, ఆ తర్వాత గరుత్మంతుడి వద్ద పూజలు చేశారు. అనంతరం ధ్వజ పటానికి హారతినిచ్చి, గరుడ ముద్దలను ధ్వజ స్తంభం పైకి ఎగురవేశారు. సాయంత్రం నిత్యారాధనల అనంతరం 6.30గంటలకు భేరీ పూజ నిర్వహించారు. అనంతరం దేవతాహ్వానం, హవనం జరిపించారు.

తగ్గిన బ్రహ్మోత్సవ శోభ..

బ్రహ్మోత్సవాలు ప్రారంభమై రెండ్రోజులు గడుస్తున్నా ఇంకా విద్యుత్ అలంకరణ పనులు పూర్తికాలేదు. వైకుంఠద్వారం వద్ద, మెట్ల దారిలో విద్యుత్ వెలుగులు లేక చీకట్లు అలుముకున్నాయి. ప్రధానాలయం దక్షిణ వైపు మాత్రమే విద్యుత్ అలంకరణ చేసి, పట్టణ ప్రజలను ఆకర్షించేలా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు రూ.60లక్షలతో తాత్కాలిక విద్యుత్ దీపాలతో అలంకరించామని అధికారులు చెప్పినప్పటికీ.. గతేడాదితో పోలిస్తే అంత ఆకర్షణీయంగా లేదని భక్తులు అంటున్నారు. బ్రహ్మోత్సవాలు అయిపోయే వరకు ఈ విద్యుత్ దీపాలంకరణ పనులు చేస్తారా అని స్థానిక భక్తులు ప్రశ్నిస్తున్నారు.



భేరీ పూజ నిర్వహిస్తున్న ఆచార్యులు



ప్రధానాలయం చుట్టూ కనిపించని విద్యుత్ దీపాలంకరణ

నేటి నుంచి అలంకార, వాహన సేవలు..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నుంచి అలంకార సేవలకు శ్రీకారం చుట్టనున్నారు. ఉదయం 11గంటలకు మత్స్యావతార అలంకార సేవ, రాత్రి శేష వాహన సేవ, 14న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంస వాహన సేవ, 15న ఉదయం శ్రీకృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహన సేవ, 16న ఉదయం గోవర్ధనగిరిధారి అలంకార సేవ, రాత్రి సింహ వాహన సేవ, 17న ఉదయం జగన్మోహిని అలంకార సేవ, రాత్రి అశ్వ వాహన సేవ, స్వామివారి ఎదుర్కోలు, 18న ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహనంపై స్వామివారి ఊరేగింపు, రాత్రి గజవాహన సేవ, తిరుకల్యాణోత్సవం, 19న ఉదయం 11గంటలకు శ్రీమహావిష్ణుగా గరుడ వాహనంపై ఊరేగింపు, రాత్రి దివ్య విమాన రథోత్సవం ఉంటుంది.



సిద్ధమైన స్వామివారి వాహనాలు

కాంగ్రెస్‌లోకి వలసలను నివారించండి



మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



దీక్ష చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు రమేష్

- మిర్యాలగూడలో వెలసిన ఫ్లెక్సీలు
- వలసలకు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ నాయకుడి నిరాహార దీక్ష

మిర్యాలగూడ: కాంగ్రెస్‌లోకి వలసలను నివారించాలని, గతంలో పార్టీని వీడిన వారిని తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ మిర్యాలగూడ పట్టణంలో ఫ్లెక్సీలు వెలిశాయి. 'గో బ్యాక్.. గో బ్యాక్ .. గుంట నక్కల పట్ల జాగ్రత్త' అని ఫ్లెక్సీలపై రాసి ఉంది. ఇటీవల ఓ ప్రజాప్రతినిధితోపాటు మరికొంతమంది వార్డు ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జోరుగా సాగడంతో ఇప్పుడు ఈ ఫ్లెక్సీలు వెలియడం చర్చనీయాంశమైంది.

కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ నిరాహార దీక్ష

కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవద్దని మిర్యాలగూడ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు బంటు రమేష్ మంగళవారం నిరాహార దీక్ష చేపట్టారు. అంతకుముందు వలసను నివారించాలని కాంగ్రెస్ జెండాలతో, ఫ్లెక్సీలతో పట్టణంలో ప్రదర్శన చేశారు. అనంతరం రాజీవ్ భవన్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అనంతరం మాజీ మంత్రి జానారెడ్డి హామీతో దీక్షను విరమించారు.

మహిళా రైతు ప్రాణం తీసిన విద్యుత్ వైరు



లక్ష్మి (ఫైల్)

అడ్డగూడూరు: విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందింది. ఈ ఘటన అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురంలో చోటుచేసుకుంది. జానకిపురానికి చెందిన బోనాల యాదగిరి, లక్ష్మి(40) దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజూ మాదిరిగానే లక్ష్మి వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. పొలంలో పనులు చేసుకుంటుండగా తెగిపడిన త్రీఫేస్ వైరు ఆమె కాలికి తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. మృతురాలికి నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోదాడ: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన కోదాడ మండలంలోని కాపుగల్లులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ జానిమియా(35) తన నివాసంలో విద్యుత్ వైరు తెగడంతో మరమ్మతు చేస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోగా కుటుంబ సభ్యులు వెంటనే కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జానిమియా అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య షేక్ రజియా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

చైన్‌స్నాచర్ అరెస్ట్

చౌటుప్పల్: రోడ్డుపై వెళ్తున్న వ్యక్తి మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజ్యాతండాకు చెందిన హర్యావత్ వెంకన్న జీవనోపాధి నిమిత్తం చౌటుప్పల్‌కు వచ్చాడు. వంట మాస్టర్‌గా పని చేసుకుంటూ స్థానికంగా బంగారిగడ్డలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 8న అర్ధరాత్రి చౌటుప్పల్‌కు చెందిన పొట్ట వెంకటేశం బస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిని దాటుతుండగా వెనుక నుంచి వచ్చిన వెంకన్న వెంకటేశం మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని బంగారిగడ్డ ప్రాంతంలో పట్టుకొని బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి బలవన్మరణం



ఉపేందర్ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్: గుర్తుతెలియని రైలు కింద పడి ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగుచూసిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పంగ ఉపేందర్(37) ప్లంబర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉపేందర్ సోమవారం అర్ధరాత్రి తన స్నేహితుడికి ఫోన్ చేసి రైల్వేస్టేషన్‌కు వెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పాడు. వెంటనే స్నేహితులు రైల్వేస్టేషన్ పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం రైల్వేస్టేషన్‌కు కొద్ది దూరంలో పట్టాలపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వేపోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి, మృతుడి వద్ద లభించిన ఆధారాలతో ఉపేందర్‌గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య స్వప్న, కుమార్తె ఉన్నారు. ఉపేందర్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ సాలకమ్మ తెలిపారు.

ఉరేసుకుని గొర్రెల కాపరి ఆత్మహత్య

వేములపల్లి: ఉరేసుకుని ఓ గొర్రెల కాపరి మృతిచెందాడు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రం శివారులో మంగళవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం అజలాపురం గ్రామానికి చెందిన కాకుంట్ల మహేష్(22) గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. మహేష్ నెల రోజుల క్రితం కొంతమంది కాపరులతో కలిసి జిల్లాలోని ఆయా గ్రామాల్లో గొర్రెలను మేపుకుంటూ వస్తున్నాడు. ఈ నెల 7వ తేదీన మరో కాపరి భాస్కర్‌తో కలిసి వేములపల్లి మండలంలోకి ప్రవేశించారు. సోమవారం రాత్రి మండల కేంద్రం శివారులో గొర్రెల మందను పడుకోబెట్టి ఇద్దరూ భోజనం చేసి పడుకున్నారు. తెల్లవారుజామున 4గంటలకు భాస్కర్ నిద్ర లేచే సరికి మహేష్ కనిపించలేదు. సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని విగతజీవుడిగా కనిపించాడు. వెంటనే విషయాన్ని ఫోన్‌లో కుటుంబ సభ్యులు, పోలీసులకు తెలిపాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మహేష్ ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు. మిర్యాలగూడ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడు మహేష్ అవివాహితుడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడి బాబాయి కాకుంట్ల శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

సాయుధ పోరాటయోధురాలు మృతి

మోతె: మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామ పంచాయతీకి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ(96) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ఆమె మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. పేదల కోసం ఆమె చేసిన పోరాటాలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో బుర్కచర్ల మాజీ సర్పంచ్ ఉప్పునూతల నర్సయ్య, నాయకులు గుంటగాని ఏసు, కొక్కిరేణి ఏసు, కొండ రాములు, గోపాల్, కోట రవీందర్‌రెడ్డి, పంతంగి పెద్దమ్మ కుమారులు, పంతంగి నర్సయ్య, పంతంగి రమేష్ పాల్గొన్నారు.

భూదాన్ భూములు ఖాళీ చేయాలని నోటీసులు

మేళ్లచెరువు: మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సుమారు 150 ఎకరాల భూదాన్ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రెండు సిమెంట్ కంపెనీలకు మంగళవారం అధికారులు నోటీసులు ఇచ్చారు. సర్వే నంబర్ 1057లో 160 ఎకరాలు భూదాన్ భూములు ఉండగా అందులో మైహోం సిమెంట్ పరిశ్రమ 113 ఎకరాలు, కీర్తి సిమెంట్ పరిశ్రమ 18.20 ఎకరాలు, కీర్తి సిమెంట్స్ ఎండీ జాస్తి త్రివేణి 21.20 ఎకరాలు, మరో ఇద్దరు రైతులు పెండ్లి శ్రీరాములు, వారం రంగయ్యలు 3.19ఎకరాలు ఆక్రమించారని, ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలని షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ జ్యోతి తెలిపారు. నోటీసులు అందుకున్న వారు ఈ నెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరుకావల్సిందిగా పేర్కొన్నారు.

ఎమ్మెల్యేలను కొనడం కాదు.. ప్రాజెక్టుల గేట్లెత్తండి

- కరువు పాపం కాంగ్రెస్‌దే..
- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



యాదవ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : ఎమ్మెల్యేలను కొనడానికి గేట్లు ఎత్తడం కాదు.. ఎండుతున్న పంటలను కాపాడేందుకు సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) ఆలయ ప్రాంగణంలో యాదవ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి మాట్లాడారు. గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. ఎమ్మెల్యేలను కొనాలని, వ్యాపారులను బెదిరించి ఢిల్లీకి ముడుపులు పంపాలనే ఆలోచన తప్పు.. ప్రజల కష్టాలపై కాంగ్రెస్‌కు పట్టింపులేదన్నారు. కరువు పాపం కాంగ్రెస్‌దేనని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే ప్రజలే కాంగ్రెస్ గేట్లు బద్దలుకొడతారని అన్నారు. కేసీఆర్ ఉంటే కరువు వచ్చేది కాదన్నారు. కుంగిన మేడిగడ్డ పిల్లర్లకు నీళ్లు ఎత్తిపోసుకోవాడానికి సబంధం లేదన్నారు. ఈ రోజుకు కూడా కాళేశ్వరంలో 4వేల క్యూసెక్కుల నీటి లభ్యత ఉందన్నారు. రాష్ట్రంలో కరువుతో అల్లాడుతున్న రైతులను ఓదార్చే నాయకులే లేరన్నారు. తక్షణమే కరువు సమీక్షలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్'

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



మాడుగులపల్లి: కొత్తగూడెంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నల్లగొండ క్రైం: దేశ వ్యాప్తంగా రైల్వేస్టేషన్లలో వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ రైల్వే స్టేషన్‌లో మంగళవారం వర్చువల్‌గా భారత ప్రధాని మోదీ ప్రారంభించారు. స్థానిక ఉత్పత్తులను ప్రయాణికులకు విక్రయించేందుకు వన్‌స్టేషన్, వన్‌ప్రొడక్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చేనేత ఉత్పత్తులు, చేతి బ్యాగులు, నార బుట్టలు, అల్లికలు తదితర వస్తువులు స్టేషన్‌లో అమ్మడం ద్వారా చేతివృత్తిదారులకు ఆర్థిక భరోసా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నార్త్ డీన్ సుదర్శన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి

మాడుగులపల్లి : గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం భారతీయ రైల్వే ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం వద్ద ఎఫ్‌సీఐ గోదాంలో కార్గో సేవలను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వల్లపురెడ్డి కోటిరెడ్డి, సిరిగిరి రాంరెడ్డి, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, పసునూరి ప్రహ్లాద్, సుశీల్ కుమార్, రైల్వే ఏడీఈఎస్ సుధాకర్, ప్రోగ్రాం ఇంచార్జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'తెలుగు రైతు బడి'కి ఐఐటీ ఢిల్లీ ఆహ్వానం



రాజేందర్‌రెడ్డి

నల్లగొండటౌన్: డిజిటల్ మీడియా వేదిక ద్వారా తెలుగు రైతులకు సమగ్ర వ్యవసాయ సమాచారం అందిస్తున్న 'తెలుగు రైతు బడి'కి అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థ ఐఐటీ ఢిల్లీ తాము నిర్వహిస్తున్న ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్-2024లో పాల్గొని ప్రసంగించాల్సిందిగా తెలుగు రైతు బడి సంస్థ స్థాపకుడు రాజేందర్‌రెడ్డిని ఆహ్వానించింది. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో యువతకు ఉన్న సరికొత్త అవకాశాలను చర్చించేందుకు పిలిచింది. ఈ నెల 15, 16 తేదీలలో ఢిల్లీలోని ఇందిరప్రస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి పలువురు పాల్గొంటారు. ఇటీవల జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ ఉత్తమ క్రియేటర్ల అవార్డుల్లో, వ్యవసాయ చానళ్ల కేటగిరీలో 'రైతు బడి' అత్యధిక ఓట్లతో ప్రథమ స్థానంలో నిలిచింది.

ఇంటర్ పరీక్షల డిపార్ట్‌మెంట్ అధికారి తొలగింపు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలోని ఎస్సీ గురుకుల కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంలో డిపార్ట్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బత్తుల సాయిలును విధుల నుంచి తొలగిస్తూ సోమవారం రాతిర డీఐఈఓ దస్రూనాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. కొండమల్లేపల్లిలోని ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా డిపార్ట్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సాయిలు అదే కళాశాలలో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఉద్యోగిపై ఇటీవల దురుసుగా మాట్లాడడంతో ఆమె అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు స్పందించిన అధికారులు వివరాలు సేకరించి సదరు అధికారి బత్తుల సాయిలును విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న పాండురంగయ్యను డిపార్ట్‌మెంటల్ అధికారిగా కేటాయించినట్లు డీఐఈఓ తెలిపారు.

అడవి పంది అడ్డు రావడంతో ఆటో బోల్తా

- మహిళా కూలీ మృతి.. మరో ఏడుగురికి గాయాలు
- మిర్చి ఏరేందుకు వెళ్తుండగా నేలకొండపల్లిలో ప్రమాదం
- మృతురాలు అనంతగిరి మండలం కిష్టాపురం వాసి



పెద్దపంగు పార్వతి (ఫైల్)

నేలకొండపల్లి, అనంతగిరి : పొట్ట కూటికి వెళ్తున్న కూలీల ఆటోకు అడవి పంది అడ్డు రావడంతో డ్రైవర్ తప్పించేందుకు యత్నించగా అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తుండగా ఓ మహిళ మృతిచెందింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో మంగళవారం జరిగిన ఈ ప్రమాదం వివరాలిలా ఉన్నాయి.

కిష్టాపురం నుంచి ఏపీకి...

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మిర్చి ఏరేందుకు ఆటోల్లో వివిధ ప్రాంతాలకు వెళ్తారు. ఈ క్రమంలో ఏపీలోని కృష్ణా జిల్లా పెనుగ్రంచిప్రోలు మండలం గోగినేనిపాలెం గ్రామానికి మంగళవారం ఉదయం బయలుదేరారు. ఆటో నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి-రామచంద్రాపురం గ్రామాల మధ్యకు రాగానే అడవి పంది అడ్డుగా వచ్చింది. దీంతో దాన్ని తప్పించేందుకు డ్రైవర్ యత్నించగా ఆటో పక్కనే పొలాల్లో బోల్తా పడింది. ఘటనతో ఆందోళన చెందిన కూలీల హాహాకారాలు విన్న రెండు గ్రామాల ప్రజలు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనలో కూలీలు కందుల నర్సమ్మ, సునీత, దార్ల రాధమ్మ, దార్ల నాగమ్మ, పి.ఆరోగ్యమ్మ, కొత్తపల్లి జ్యోతి, పి.పార్వతి(42)కి తీవ్ర గాయాలు కాగా, డ్రైవర్ దార్ల నాగేశ్వరరావు సైతం గాయపడ్డాడు. ఈ మేరకు క్షతగాత్రులను ఆటోల ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే, అక్కడ సరిపడా సౌకర్యాలు లేక ఓ మహిళను కుర్చీలో కూర్చోబెట్టి సెలైన్ ఎక్కిస్తుండగా బాధిత కుటుంబ సభ్యులు అధికారుల తీరును తప్పుపట్టారు. అనంతరం క్షతగాత్రుల్లో పార్వతి పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ప్రమాదంపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఆరా తీశారు. మృతురాలి భర్త పెద్దపంగు రాజ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని చేస్తున్నట్లు నేలకొండపల్లి ఎస్ఐ తొటపల్లి నాగరాజు తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

ఆత్మకూరు(ఎం) : హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ భువనగిరి కోర్టు తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన వెలిమినేటి ప్రహ్లాద చోరీ చేసేందుకు 2016వ సంవత్సరం జూలై 17న రాత్రి మండల కేంద్రంలోని లోడి రాములమ్మ-సోమయ్య ఇంట్లోకి చొరబడ్డాడు. వృద్ధ దంపతులు మేల్కోవడంతో వారిపై పదునైన ఆయుధంతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. వారు కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వేలి ముద్రలు సేకరించారు. పోలీసు జాగిలంతో గాలించారు. ఎట్టకేలకు పోలీసులు ప్రహ్లాదను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టులో వాదోపవాదనల అనంతరం అభియోగించిన నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడు సంవత్సరాల శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ భువనగిరి కోర్టు తీర్పు వెల్లడించినట్లు పోలీసులు వివరించారు.

రేషన్ బియ్యం పట్టివేత

మునుగోడు: కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచి రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయీస్ అధికారులు పట్టుకున్నారు. చండూరు డీటీసీఎస్ విజయ తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడుకు చెందిన దేవుళ్ల శివరామ్ ఇటీవల కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని కోళ్ల ఫామ్స్‌కు తరలించేందుకు ఇంట్లో నిల్వ చేశాడు. సమాచారం మేరకు నల్లగొండ, నాంపల్లి డీటీసీఎస్ అధికారులతో కలిసి తనఖీ చేయగా 24 క్వింటాళ్ల బియ్యం పట్టుబడ్డాయి. శివరామ్‌పై 6ఏ కేసు నమోదుచేసి బియ్యాని సీజ్ చేసినట్లు తెలిపారు.

రేషన్ విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

రామగిరి(నల్లగొండ): రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిపై మంగళవారం కేసు నమోదైంది. తిప్పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేశరాజుపల్లికి చెందిన మేడిశెట్టి నాగరాజు అక్రమంగా కొనుగోలు చేసి ఇంట్లో నిలువ ఉంచిన 13క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు మంగళవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.రాజు తెలిపారు.